వాటర్‌మెన్ల మార్పుపై జగడం

- **మున్సిపల్ కమిషనర్, చైర్‌పర్సన్**
- **భర్తపై ఆగ్రహం వ్యక్తం చేసిన వైస్ చైర్మన్**

అమరచింత, సెప్టెంబర్ 18 : స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 8, 10 వార్డులో మంచినీటిని వదిలే వాటర్ సిబ్బందిని మార్చాలని.. తాను చెప్పిన వారినే నియమించాలన్న విషయంపై వివాదం చోటు చేసుకున్నది. మున్సిపల్ కమిషనర్ నూరుల్‌నదీబ్, చైర్‌పర్సన్ భర్త నాగభూషణంగౌడ్, వైస్ చైర్మన్ జీఎస్ గోపి మధ్య మాటల యుద్ధం నడించింది. కాగా చైర్‌పర్సన్ భర్త, వైస్ చైర్మన్లు ఒకరిపై.. ఒకరు హద్దు మీరి మాట్లాడుకున్నారు. స్థానిక కార్యాలయంలో జరిగిన చర్చను చైర్‌పర్సన్ భర్తకు సమాచారమిచ్చి.. పిలిపించి గొడవ పెడ్తారా..? అంటూ కమిషనర్‌పై గోపి కేకలు వేశారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, కలెక్టర్ ఆదర్శకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. 10వ వార్డులో వాటర్‌మెన్ ప్రేమ్‌కుమార్‌ను మార్చి.. 8వ వార్డులో పనిచేస్తున్న శ్రీనివాసులను నియమించాలని చెప్పి మూడ్రోజులైనా మార్చలేదని వైస్ చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నేనంటే నీకు లెక్క లేదా..? అంటూ అక్కడ ఉన్న కుర్చీలను బయటకు విసిరడంతో కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బంది మార్పుపై వెంటనే కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయాలని బల్ల గుద్దారు. సిబ్బంది మార్చకుండా తన వార్డులో నీటిని సరఫరా చేసేందుకు ఎవరైనా వస్తే తన్ని పంపిస్తానంటూ ఊగిపోయాడు. కౌన్సిల్ నిర్ణయాలపై ఇక్కడికొచ్చి మాట్లాడేందుకు నీకు ఏం అర్హత ఉందని, ఇక్కడి నుంచి బయటకు వెళ్లాలని నాగభూషణంగౌడ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషనర్ మాట్లాడుతూ వాటర్‌మెన్ల మార్పుపై చైర్‌పర్సన్ మంగమ్మ అనుమతి తీసుకుని కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి తీర్మానం చేస్తామన్నారు.

వాటర్ సిబ్బంది మార్పుపై కమిషనర్ నూరుల్‌నదీబ్‌తో వాగ్వాదం పడుతున్న వైస్ చైర్మన్ జీఎస్ గోపి

గోవుల సంరక్షణకు చర్యలు తీసుకోవాలి

అయిజ, సెప్టెంబర్ 18 : పట్టణంలోని గోవుల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డిని బీజేపీ నాయకులు కోరారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. పట్టణంలో సంచరిస్తున్న గోవులు ప్లాస్టిక్ వ్యర్థాలు తిని మృతి చెందుతున్నాయని, మూగజీవాలు ప్రమాదపుటంచుల్లో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణంలో దేవుళ్ల పేరుతో వదిలిన గోవులు కొందరి నిర్లక్ష్యం కారణంగా రోడ్లపై వేసిన ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు తిని అనారోగ్యంతో మృతి చెందుతున్నాయని కమిషనర్‌కు వివరించారు.కార్యక్రమంలో భగత్‌రెడ్డి, భీంసేన్‌రావు, ప్రదీప్‌కుమార్, లక్ష్మన్న ఆచారి, లక్ష్మన్నగౌడ్, శేఖర్, రఘు పాల్గొన్నారు.

మందకృష్ణ చిత్రపటానికి క్షీరాభిషేకం

ఖిల్లాఘణపురం, సెప్టెంబర్ 18: ఎస్సీల ఏబీసీడీ వర్గీకరణకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును హర్షిస్తూ బుధవారం మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్‌నేతలు విజయోత్సవ ర్యాలీ చేపట్టారు. ముందుగా మండల కేంద్రంలోని డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మయ్య, సీనియర్ నాయకులు దానయ్య, యాదయ్య, చెన్నయ్య, రామచంద్రయ్య పాల్గొన్నారు.

కల్యాణం కమనీయం..

మల్దకల్ ఆలయంలో స్వామి వారి కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

మల్దకల్, సెప్టెంబర్ 18 : ఆదిశిలా క్షేత్రంలో వెలిసిన స్వయంభు లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆల యంలో బుధవారం భూలక్ష్మీ, శ్రీదేవి సమేత వేంకటేశ్వర స్వామి కల్యాణం వేదపండితులు కమనీయంగా నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా ఆలయ అర్చకులు మధుసూదనాచారి, రమేశాచారి, రవిచారి, ధీరేంద్ర దాస్ ఆధ్వర్యంలో కల్యాణం నిర్వహించారు. అనంతరం స్వామివారి రథోత్సవాన్ని నిర్వహించారు. స్వామివారి కల్యాణం చేయించిన దాతలను చైర్మన్ స్వామివారి శేష వస్త్రాలతో సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, మాజీ ఈవో కేశవాచారి, చంద్రశేఖర్‌రావు, బాబురావు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా శివ పార్వతుల కల్యాణం

కొత్తకోట, సెప్టెంబర్ 18 : మండలంలోని కానాయపల్లి స్టేజీ సమీపంలోని దత్త కోటిలింగేశ్వర ఆలయంలో పౌర్ణమి సందర్భంగా బుధవారం శివపార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. ముందుగా శివలింగానికి అభిషేకాలు, పంచామృతాభిషేకాలను భక్తులు నిర్వహించారు. అలాగే ఏకరుద్రాభిషేకం నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి కండక్టర్ శేఖరయ్య, మహేశ్వర్, జగదీశ్, అర్చకులు అనిల్, జగదీశ్ పాల్గొన్నారు.

జోగుళాంబ ఆలయంలో చండీ హోమం

అలంపూర్,సెప్టెంబర్ 18 : అష్టాదశ శక్తి పీఠాల్లో ఐదో శక్తి పీఠంగా విరాజిల్లుతున్న అలంపూర్ క్షేత్రంలోని జోగుళాంబ ఆలయంలో బుధవారం పౌర్ణమిని పురస్కరించుకుని యాగశాలలో చండీ హోమం నిర్వహించారు. హో మంలో 55 మంది భక్తులు పాల్గొన్నట్లు ఆలయ ఈవో పురేందర్ కుమార్ తెలిపారు.

ఆల్మట్టి నారాయణపుర ప్రాజెక్టులకు వరద

అయిజ, సెప్టెంబర్ 18 : కర్ణాటకలోని ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు ఆల్మట్టి, నారాయణపుర ప్రాజెక్టులకు వరద కొనసాగుతున్నది. బుధవారం ఆల్మట్టి ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో 19,487 క్యూసెక్కులు ఉండగా, అవుట్ ఫ్లో 16,628 క్యూసెక్కులు ఉంది. ప్రాజెక్టు గరిష్ఠస్థాయి నీటిమట్టం 1705 అడుగులకు గానూ 1704.72 అడుగులు ఉన్నది. పూర్తిస్థాయి గరిష్ఠ నీటి మట్టం 129.72 టీఎంసీలకు గానూ, ప్రస్తుతం 128.19 టీఎంసీల నిల్వ ఉంది. నారాయణపుర ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో 15,981 క్యూసెక్కులు ఉండగా, అవుట్ ఫ్లో 14,735 క్యూసెక్కులు ఉంది. గరిష్ఠస్థాయి నీటిమట్టం 1615 అడుగులకు గానూ ప్రస్తుతం 1614.86 అడుగులు ఉంది. పూర్తిస్థాయి నీటి నిల్వ 37.64 టీఎంసీలకు గానూ ప్రస్తుతం 37.54 టీఎంసీలు ఉంది.

తుంగభద్ర డ్యాం, ఆర్డీఎస్ ఆనకట్టకు ఇన్‌ఫ్లో ..

కర్ణాటకలోని ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు టీబీ డ్యాంకు వరద కొనసాగుతున్నది. ఇన్‌ఫ్లో 10,583 క్యూసెక్కులు ఉండగా, అవుట్‌ఫ్లో 10,136 క్యూసెక్కులు ఉంది. 105.788 టీఎంసీల గరిష్ఠ సామర్థ్యం కలిగిన టీబీ డ్యాంలో ప్రస్తుతం 101.773 టీఎంసీల నీటి నిల్వ ఉంది. 1633అడుగుల నీటిమట్టానికి గాను, 1632 అడుగులు ఉంది. అలాగే ఆర్డీఎస్ ఆనకట్ట కు 17,100 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో ఉండగా, అవుట్ ఫ్లో 16,400 క్యూసెక్కుల వరద నీరు సుంకేసుల బ్యారేజీకి చేరుతున్నది. ఆర్డీఎస్ ఆయకట్టుకు 700క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ఆనకట్టలో 9.5 అడుగుల మేరకు నీటి మట్టం ఉంది.

మత్తు పదార్థాలపై అవగాహన

మల్దకల్, సెప్టెంబర్ 18 : మండలకేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఎస్సై ఈశ్వరయ్య ఆధ్వర్యంలో బుధవారం మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్సై మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిస కావడం వల్ల అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నర్సింహులు, అధ్యాపకులు ఆంజనేయులు, పోలీసులు శేఖర్‌గౌడ్, పూజయ్య, నవీన్ పాల్గొన్నారు.

కేజీబీవీని పరిశీలించిన డీఈవో

ధరూరు, సెప్టెంబర్ 18 : మండల కేంద్రంలోని కేజీబీవీని బుధవారం డీఈవో రవీంద్ర సందర్శించి పాఠశాల పరిసరాలు, కిచెన్ రూమ్‌ను పరిశీలించారు. అనంతరం బోధన విధానం, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో రెగ్యులర్ ఎస్‌వోను కేటాయిస్తామని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎస్‌వో పుష్ప, విద్యార్థులు ఉన్నారు.

జీవో 33ను రద్దు చేయాలి

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 18 : మెడికల్ విద్యార్థుల భవిష్యత్ పట్ల శాపంగా మారిన జీవో 33ను రద్దు చేసి, స్థానిక విషయంలో పాత పద్ధతిని కొనసాగించాలని ఏబీవీపీ కార్యదర్శి జ్ఞానేశ్వర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఏబీవీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ మెడికల్ విద్యార్థులకు స్థానికత నిర్ధారణ ప్రక్రియలో చేసినటు వంటి మార్పు కారణంగా విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. సమావేశంలో నగర సంయుక్త కార్యదర్శి వినయ్ తదితరులు ఉన్నారు.

గణేష్ లడ్డూ @రూ.1,82,116

మదనాపురం, సెప్టెంబర్ 18: వినాయక నిమజ్జనంలో భాగంగా మంగళవారం రాత్రి మండల కేంద్రంలోని దళితవాడలో ఏర్పాటు చేసిన గణనాథుడి లడ్డూ వేలం నిర్వహించగా రికార్డులో స్థాయిలో ధర పలికింది. గ్రామానికి చెందిన కొండన్న రేణుక దంపతుల కుమారుడు గౌతమ్‌కుమార్ రూ.1,82,116 కు వేలం పాడి లడ్డూను దక్కించుకున్నాడు. అనంతరం గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు గౌతమ్‌కుమార్ కుటుంబ సభ్యులను సన్మానించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయలు

గద్వాల అర్బన్,సెప్టెంబర్ 18 : రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు గాయాలైన ఘటన బుధవారం జిల్లా కేంద్రంలో చోటు చేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం ధరూర్ మండలంలోని పెద్దపాడు గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వ్యక్తిగత పనుల నిమిత్తం జిల్లా కేంద్రానికి వచ్చి తిరుగు ప్రయాణమయ్యారు. ఈక్రమంలో బైక్ అదుపుతప్పి రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు తీవ్రగాయాలు కావడంతో స్థానికులు చికిత్స నిమిత్తం జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

అనారోగ్యంతో వివాహిత మృతి

అమరచింత, సెప్టెంబర్ 18; అనారోగ్యంతో నిద్రలోనే వివాహిత మృతి చెందిన ఘటన బుధవారం పట్టణంలోని బీసీ కాలనీలో చోటు చేసుకున్నది. కాలనీవాసులు కథనం ప్రకారం బీసీకాలనీలో ఒక అద్దె ఇంట్లో రెండేండ్లుగా నివాసం ఉంటున్న పద్మ(30) కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండేది. మధ్యాహ్నం భోజనం చేసి ఇంట్లో నిద్రపోగా కుటుంబ సభ్యులు రాత్రి ఎనిమిది గంటలకు నిద్రలేపగా ఎంతకూ లేవకపోవడంతో వైద్యుడు పరీక్షించిన అప్పటికే మృతి చెందినట్లుగా తెలిపారు. కాగా మృతురాలికి భర్త కురుమూర్తితో పాటు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.



BOX OFFICE SHIVATHANDAVAME
4వ వారం
సుదర్శన్
35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.30
SVC పంచిత - ఆర్.సి.పురం 11.00,2.30,6.15,9.30
శ్రీసాయిరాం ఎ/సి - మల్కాజ్‌గిరి 2.30,9.30
Large Screen:11.35,2.45,8.05
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 11.40,7.00,10.35
PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.15,4.45,11.00PM
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.00,1.40,7.25,11.00
PVR నెక్టవ్ మాల్ - కూకట్‌పల్లి 10.05,1.10,4.35,7.25,10.50
PVR గలేరియా - పంజాగుట్ట 10.05,1.00,7.25,11.00
PVR పివిఆర్ - మూసారంబాగ్ 10.15,1.15,7.25,11.00
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.25,1.40,7.25,11.00
PVR ప్రెస్టన్ ప్లేమ్ - గచ్చిబౌలి 1.00,4.30,11.00PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 10.10,7.20,10.55PM
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి 10.00,7.20,10.20PM
లులు మాల్ - కూకట్‌పల్లి 10.30,4.30,7.30PM
వెంకటరమణకాంప్లెక్స్ - కాచిగూడ 11.00,2.30,6.00,9.30
ఏషియన్ లక్ష్మికళ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
వెంకటేశ్వర - నల్గొండ 11.45,2.45,6.45,9.45
మల్లికార్జున ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
కోణార్క్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30
CCPL - మల్కాజ్‌గిరి 10.00,4.50,7.30PM
డి.ఎస్.ఎల్ - ఉప్పల్ 10.30,7.35,10.40PM
మంత్రిమాల్ - అత్తాపూర్ 10.30,4.30,7.45PM
సుధ - శాలిబండ 11.15,2.50,6.25,10.00
ఐనాక్స్ - బంజారాహిల్స్ 11.15,2.50,6.25,10.00
జి.ఎస్.ఎమ్ - మలేనాగూడ 11.00,2.35,6.10,9.45
ఎం.పి.మాల్ - కాచిగూడ 11.35,3.10,6.45,10.20
అశోక ఎ/సి - వై.జంక్షన్ 11.25,3.00,6.35,10.10
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.30,11.00PM
మీరజ్ సినిమాస్ - ఐడిఏఎల్ 10.30,4.30,11.00PM
మీరజ్ సినిమాస్ - చందానగర్ 10.30,4.30,11.00PM
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.15,2.30,6.15,9.45
రంగ 70 ఎ/సి - జేడిమెట్ల 11.00,2.15,6.00,9.15
గోకుల 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
SVC తిరుమల ఎ/సి - కాప్రా 11.15,2.30,6.15,9.30
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 12.00,6.30,10.00PM
లక్ష్మినరసింహా - మియాపూర్ 10.30,7.30,11.00PM
ఎఎంఆర్ - మౌలాలి 9.15,10.30,3.30,5.10,10.00
ప్లాటినమ్ - అమీర్‌పేట 11.00,1.00,7.15PM
ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్ 4.00,10.00PM
ప్లాటినమ్ - గచ్చిబౌలి 10.00,2.00,7.30,10.00
ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.25,1.20,4.30,7.40,10.40
ఏషియన్ సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30,1.00,4.15,7.30,10.50
ఎం.జె.ఆర్ - నారపల్లి 10.40,1.15,4.20,7.25,10.35
జిపిఆర్ - కూకట్‌పల్లి 10.00,7.30,10.50
ఏషియన్‌రాధిక - కాప్రా 10.25,4.30,7.30,10.40
ముక్తాసైనెస్టిషన్ - ఖైరతాబాద్ 11.30,6.30,9.30
సహ్యా ఎ/సి - వనస్థలిపురం 10.45,2.15,5.45,9.15
పాయిరంగ - మియాపూర్ 2.00,9.00PM
BR హైటెక్ - మాదాపూర్ 6.00,9.00PM
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.10,1.10,4.20,7.35,10.45
ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 10.20,1.05,4.25,7.20,10.05
ఎఎఎ - అమీర్‌పేట్ 10.15,4.30,7.20,10.15
విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 7.15,